మఠాలు, పీఠాలపై దాడులు సహించం

వీహెచ్ పీ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి.. పీఠం భూముల పరిరక్షణకు ప్రత్యేక జీవోను విడుదల చేయాలని డిమాండ్

దశ, హైదరాబాద్: రాష్ట్రంలోని మఠాలు, పీఠాలపై దాడులు సహించబోమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి హెచ్చరించారు. భాగ్యనగర్ శివారు ప్రాంతమైన కోకాపేట శారద పీఠం భూములపై ప్రభుత్వ చర్య తీవ్ర నేరమన్నారు. ఆదివారం మధ్యాహ్నం శారద పీఠాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బృందాలు పరిశీలించాయి. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వాత్మానంద స్వామి గారితో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన తీరును విశ్వహిందూ పరిషత్ నాయకులకు స్వామీజీ వివరించారు. ఈ సందర్భంగా పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మఠాలు, పీఠాలు, మందిరాలపై దాడులు చేస్తే సహించబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ హిందూ మందిరాలపై దాడులకు పాల్పడితే బుద్ధి చెబుతామన్నారు. శారద పీఠంపై రాష్ట్ర ప్రభుత్వం పన్నిన కుట్ర హిందువుల విశ్వాసాలను గాయపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాన్ని లాక్కోవడానికి ప్రయత్నించిన ప్రభుత్వం వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పుడు నివేదికల ఆధారంగా హిందువుల విశ్వాసాల పై దాడికి పాల్పడితే రాజ్యాంగం హర్షించదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు మద్దతుగా హిందూ స్వామీజీలను హింసిస్తే హిందూ సమాజం తిరగబడుతుందని బాలస్వామి హెచ్చరించారు. శారదా పీఠం స్థలాన్ని లాక్కోవాలని జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకొని, పీఠం భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ పీఠం భూములపై ఏకపక్ష చర్యలు తీసుకోవడం అనేది హిందూ ధార్మిక భావోద్వేగాలను దెబ్బతీయడమేనని ఆయన విమర్శించారు. శారద పీఠం కేవలం భూమి కాదని ,అది భక్తుల విశ్వాసానికి నిలయం అన్నారు. వేదాధ్యయనానికి కేంద్రంగా, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్న పీఠాలపై పగబట్టి కూల్చివేయడం హిందూ వ్యతిరేక చర్య అని అన్నారు. ధార్మిక సంస్థల భూముల విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలన్నారు. స్వామీజీలతో, పీఠాధిపతులతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో స్వామీజీల పాత్ర అపారమైనదని, వారిని అవమానించేలా లేదా వారి సంస్థల స్వయం ప్రతిపత్తిని హరించేలా చర్యలు తీసుకుంటే విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అనంతరం రాజ్యశ్యామల మాతను దర్శించుకుని పీఠం పరిసర ప్రాంతాలను, భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రామారావు, రంగనాథ్, అంకిత్, మహేష్, శంకర్ తోపాటు విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

సెమీస్ చేరిన భారత్

టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా సెమీఫైనల్ చేరింది. సూపర్8లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షువల్ నాకౌట్ లాంటి మ్యాచ్‌లో సత్తాచాటి.. గ్రూప్1 నుంచి సెమీస్ చేరిన రెండో జట్టుగా నిలిచింది. 196 పరుగులను డిఫెండ్ చేసుకోలేకపోయిన వెస్టిండీస్.. టోర్నీ నుంచి నిష్క్రమించింది. భారత జట్టు.. సెమీఫైనల్‌లో మార్చి 5న ఇంగ్లాండ్‌తో తలపడనుంది.కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాను.. ఓపెనర్ సంజూ శాంసన్ ఒంటి చేత్తో గెలిపించాడు. ఈ టోర్నీ ఆరంభంలో తుది జట్టులో చోటు కోల్పోయిన అతడు.. కీలకమైన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు.

సహచర ఓపెనర్ అభిషేక్ శర్మ విఫలమైనా.. సంజూ మాత్రం దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. లక్ష్యం భారీగా ఉండటంతో సిక్స్‌లు, ఫోర్లతో అదరగొట్టాడు. ఈ క్రమంలోనే టీ20 ప్రపంచకప్‌లో తొలి హాఫ్ సెంచరీ సాధించాడు. చివరకు 50 బంతుల్లో 97 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. దీంతో భారత్.. మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. భారత బ్యాటర్లలో అభిషేక్ శర్మ (10), ఇషాన్ కిషన్ (10), సూర్యకుమార్ యాదవ్ (18) విఫలమయ్యారు. తిలక్ వర్మ (15 బంతుల్లో 27 రన్స్) క్రీజులో ఉన్నంతసేపు ధాటిగా బ్యాటింగ్ చేశాడు.

ఈ ఫలితంతో టీ20 ప్రపంచకప్ 2026 లో సెమీ ఫైనల్ బెర్తులు, మ్యాచ్‌లు ఖరారు అయిపోయాయి. గ్రూప్ 1 నుంచి దక్షిణాఫ్రికా, భారత్ సెమీఫైనల్ చేరాయి. గ్రూప్ 2 నుంచి ఇంగ్లాండ్, న్యూజిలాండ్.. టాప్2లో నిలిచాయి. ఇక మార్చి 4న తొలి సెమీఫైనల్ మ్యాచ్ సౌతాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య జరగనుంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ మార్చి 5న ముంబైలోని వాంఖడే క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఇందులో ఇంగ్లాండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. మార్చి 8న టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్.. గుజరాత్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది.

హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల పక్షాన హైకోర్టులో కర్ణాకర్ రెడ్డి దంపతులు , తెలంగాణ ఉద్యమకారులు 9 మంది అందరూ కలిసి వివిధ ఉద్యమకారుల సంఘాల తరపున కరుణాకర్ రెడ్డి దంపతులకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల పక్షాన జస్టిస్ చంద్ర కుమార్ , టి యూ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు జానకి రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జోర్క రామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

-(దశ, హైద్రాబాద్)

FORM-IV

(SEE RULE 8)

Statement about ownership and other particulars about newspaper **JWALA DASHAA** to be published in the first issue every year after the last day of February.

1.	Place of publication	: **RANGAREDDY**
2.	Periodicity of its publication	: **DAILY**
3.	Printer's Name	: **B.SHEKAR REDDY**
	Nationality	: **INDIAN**
	Address	: **Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy, Telangana-501505**
4.	Publisher's Name	: **B.KALPANA**
	Nationality	: **INDIAN**
	Address	: **Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy, Telangana-501505**
5.	Editor's Name	: **B.KALPANA**
	Nationality	: **INDIAN**
	Address	: **Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy, Telangana-501505**
6.	Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one percent of the total capital.	: **B.KALPANA Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy, Telangana-501505**

I, **B.KALPANA** hereby declare that the to the best of my knowledge and belief. particulars given above are true

Sd/-
B.KALPANA
(Publisher)

Date: 02-03-2026

“తగ్గేదేలే”....

మొదటి పేజీ తరువాయి

స్పష్టమైన కోరం ఉన్నా రిటర్నింగ్ అధికారి ఎమ్మెల్యే వత్తిడికి తలొగ్గి కాలయాపన చేసి చైర్మన్ ఎన్నిక ఫలితాన్ని ప్రకటించకుండా వాయిదా వేశారని ఆయన విమర్శించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎసిపి అడ్డుగోలుగా వ్యవహరించారని , తప్పులు చేశారని , బిఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేశారని అయినా ఓపిక పట్టామని ఆయన చెప్పారు. మా మంచితనాన్ని వారు చేతగానితనంగా భావించి చిల్లరగా ప్రవర్తిస్తున్నారని , ఇక ఏమాత్రం సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఎసిపి , రిటర్నింగ్ అధికారి ఆగడాలపై న్యాయపోరాటం చేస్తామని , రాజ్యాంగబద్ధ సంస్థలన్నింటికి ఫిర్యాదు చేసి పోరాడుతామని , ప్రజా ఉద్యమాలను చేపడతామని ఆయన తేల్చి చెప్పారు. బిఆర్ఎస్ పార్టీకి ఇప్పటికే 14 మంది అభ్యర్థుల మద్దతు ఉందని మరో అభ్యర్థి నేరుగా పార్టీలో చేరనున్నారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని ప్రకటించే దమ్ము ఆ పార్టీ ఎమ్మెల్యేకు లేదని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకుడు ముత్యాల భాస్కర్ , బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ , చీరాల రమేష్ , చిలుకల బుగ్గరాములు , 14 మంది కౌన్సిలర్లు , సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాడి ఆరోపణలు

దశ, హైదరాబాద్: కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలంపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. సీపీ గౌస్ ఆలం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వాహనాన్ని ప్రైవేట్ వ్యక్తుల కోసం ఉపయోగిస్తున్నారని విమర్శించారు. TS 09 PA 4195 ఇన్నోవా వాహనం హైదరాబాద్‌లో తిరుగుతుందన్నారు. ఈ ఇన్నోవాకు ఇద్దరు కానిస్టేబుల్స్‌ను నియమించారని.. కరీంనగర్ వన్ టౌన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ అశోక్, ఏఆర్ కానిస్టేబుల్ అనిల్ డ్రైవర్లగా ఉన్నారని తెలిపారు. ఐఆర్ఎస్ అధికారి వికాస్ అగర్వాల్ కరీంనగర్ సీపీ గౌస్ ఆలంకు మిత్రుడని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారు. వికాస్ తండ్రి హైదరాబాద్ అమీర్‌పేటలో నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. వికాస్ తండ్రి కోసం ఈ ప్రభుత్వ వాహనాన్ని వినియోగిస్తున్నారని వివరించారు. ఈ వాహనాన్ని సుభేదాలో పార్క్ చేస్తున్నారని.. గత 8 నెలల నుంచి పార్క్ చేస్తుంటే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ సివిలియన్ కోసం ప్రభుత్వ వాహనాన్ని వాడడంపై డీజీపీ సమాధానం చెప్పాలంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి

దశ, ఎల్బీనగర్ : కాలనీలో అభివృద్ధికి కాలనీ అసోసియేషన్లు, యూనియన్లు కృషి చేయాలని రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి సూచించారు. నాగోల్ డివిజన్ పరిధిలోని అనంతుల జంగారెడ్డి కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ చీఫ్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్ చింతల అరుణ, సురేందర్ యాదవ్, సీఐ మక్బూల్ జానీ, అనంతుల జంగారెడ్డి కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతుల జీవన్ రెడ్డి తదితరులు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కాలనీ అభివృద్ధికి నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదల, శుభ్రత, భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. కాలనీ అధ్యక్షుడిగా బి.ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కే.రంగారెడ్డి, డి.ప్రభాకర్, బి.కశ్యప్, కార్యదర్శిగా ఎన్. వెంకన్న గౌడ్, ఉప కార్యదర్శిగా జె.వి.ఎస్.ఎన్ శర్మ, కోశాధికారిగా ఏ.రాకేశ్, ముఖ్య సలహాదారులుగా జె.శ్రీధర్ రెడ్డి, ఎం .రవీందర్ రెడ్డి, ఉప కార్యదర్శిగా డాక్టర్ జి.చంద్రశేఖర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎం.సాయి కిరణ్, సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్సైలు బి.ఉమా, ఎం. సరళమ్మ, కే.జీవన్ రెడ్డి, కాలనీ సంఘం మాజీ అధ్యక్షుడు పి.భాస్కర్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.